


# నిజం

వై. జానకి

గాడు మురళి.

"ఎందుకూ? ఏమైనా కొనుక్కు తినడానికా?" చదువుతున్న పేపర్లోంచి ముఖం బయటికి పెట్టి చూశాడు లక్ష్మణ్రావ్. వెంటనే తల అడ్డంగా వూపాడు మురళి. ఏదో చెప్పబోయాడు కూడా. అంతలోనే మళ్ళీ లక్ష్మణ్రావ్ అన్నాడు "రోడ్డుమీద దుమ్ము పడేట్టుగా పెట్టుకుని అమ్ముతుంటారే అవేవో అవి కొనుక్కోకివ్వడూ!'' మురళెప్పుడూ అలాంటివి కొనడని తెలుసు.

"ఛీ. నేనెప్పుడూ కొనుక్కోను. మా మాష్టారు చెప్పారు అలాంటివి కొనుక్కుతింటే రోగాలొస్తాయని అప్పట్నించీ మా తరగతిలో ఎవ్వరూ రోడ్డు మీద మూతలేకుండా పెట్టుకుని అమ్మేవేవీ కొనుక్కుని తిన్నట్లేదు."

"మీతరగతిలో వాళ్ళేకాదు మీబళ్ళో ఎవరు కొనుక్కున్నా నువ్వు చెప్పాలి వాళ్ళకి"

"ఆఁ. నేను చెప్తాను మొన్నేమో, గోపీ మా బడి ఎదురుగుండా కూర్చుని జీళ్ళమ్మే అవ్వ దగ్గిర కొన్నాడు వాటి మీద బోళ్ళన్నీగలు వాలున్నాయి. దుమ్ము పడుతోంది. అయినా వాడు కొన్నాడు నేనేమో అది లాక్కుని దూరంగా పడేశాను అప్పుడు వాడేడుస్తూ పోయి మామాష్టారితో చెప్పాడు."

"మీ మాష్టారేమన్నారు నిన్ను?"

"నన్నేమీ అన్లేదు వాణ్ణే తిట్టారు అలాంటివి తినకూడదని వాడి కర్థమయ్యేలా చెప్పారు" గర్వంగా చెప్పాడు మురళి.

"ఊఁ. సరే ఇంతకీ నీ కణా దేనికీ?

"మరి......మరేమో......గాలిపటం కొనుక్కోడానికి"

"ఐతే ఒక్కణా ఏం చాల్తుందీ. దారం కొనవా మరి? వద్దా?"

కావాలన్నట్టుగా తల వూపాడు.

"ఊఁ. అమ్మని పిలు. తీసిమ్మంది పెట్లోంచి."

"ఏమిటి" నడిగ్గా అప్పుడే అక్కడికి వచ్చింది సావిత్రి.

"వీడికి డబ్బులు కావాల్ట"

"వాడికా? ఎందుకూ? అడ్డమైనవీ కొనుక్కు తిని రోగాలు తెచ్చుకోడానికా?"

"అబ్బబ్బ వాడలాంటి పనెప్పుడూ చెయ్యడులే వాడికీ తెల్సు. వాడిక్కావల్సిందిచ్చి పంపు త్వరగా. బడికి టైమైపోతోంది"

"ఎందుకురా నీకు డబ్బులు?" నిముగ్గా చూసింది

భయపడుతున్నట్టుగా మెల్లిగా చెప్పాడు "గాలిపటం........"

నీ చెట్టుకో పట్టుకుంటుంది. అంతే. అంతటితో దాని పనిసరి కడుపు నిండినా కాలు నిండినా పన్లేక పోతే సరి ఏమీవద్దు బడికిపో. వేళదాటిపోతుంది" విసురుగా లోపలికి వెళ్ళిపోయింది. బిక్కమొహం వేసుకుని నాన్నవంక చూడటంతప్ప ఏం చెయ్యలేక పోయాడు మురళి.

నేను మాత్రం ఏం చెయ్యనన్నట్టుగా మాట్లాడకుండా పేపర్లోకి మొహం దూర్చేసుకున్నాడు లక్ష్మణ్రావ్.

సంచీ భుజంమీదికి లాక్కుని మెల్లిగా కాళ్ళీడ్చుకుంటూ బడికి బయల్దేరాడు మురళి.

సాయంత్రం బడి వదలగానే అక్కడే దగ్గర్లో ఉన్న కొట్లో గాలిపటాలు, దారం కొనుక్కుని బడి వెనకాలున్న జాగాలోకి నడిచారు సత్యం, హరి, రాముా, గోపీ, బాబు.

"ఒరే మనందరికీ పోటీరా. ఎవరి దెక్కువెత్తుగురుతుందో?" తన ఎర్రటి గాలిపటం వంక చూసుకుని మురిసిపోతూ అన్నాడు సత్యం.

పందెమంటే పందెం అన్నారు తక్కిన వాళ్ళు. వాళ్ళలా పోటీ లేసుకుని ఎగరేస్తుంటే నోరు తెరుచుకుని చూస్తూ నుంచున్నాడు మురళి.

"ఒరే మీ అమ్మ గాలిపటం కొనుక్కోడానికి నీ కెందు కివ్వలేదురా డబ్బులు." తన గాలిపటం చెట్టుకి తగులుకోకుండా జాగ్రత్తగా పక్కకి తిప్పుతూ అడిగాడు గోపీ.

"వాళ్ళమ్మెప్పుడూ వాడికి డబ్బులివ్వదుగా?" సత్యం జవాబు.

"ఒరే మురళీ! మీ ఇంట్లో అసలు డబ్బు సంపాయించేది మీ నాన్నా లేకపోతే అమ్మా" రాముా పరిహాసం.

మిగిలిన వాళ్ళందరూ ఆ మాటకి నవ్వుతుంటే మురళి కళ్ళు నీటిని నింపుకున్నాయి ఆ సమయంలో వాళ్ళమీదకన్నా అమ్మమీదే ఎక్కువ కోపం వచ్చింది.

* * *

"ఒరే! పెద్దబజార్లో మీరెప్పుడైనా చూశార్రా?" ఠీవిగా నిలబడి హో మంచి పోజిచ్చాడు సత్యం తన తరగతి పిల్లలందరికీ నాయకుడు

"అంటే?" అన్నారందరూ అర్థంకాక

"అహ అసలు చెప్పండి ఏమన్నా చూశారా?"

"అసలు మేమటెళ్తేగా!"

"అయితే చెప్పేస్తున్నాను వినండి అక్కడ.. ఆ.. అదేంటి దాన్నేమంటారు ...ఆ.....గుర్తొచ్చింది డేరా ...."

"డేరానా? ఎవరున్నారు దాంట్లో?"

"చెప్తున్నానుగా... ...ఎవరేముకున్నారంటే దాన్ని ఓ మాజిక్కులు చేసేవాడు."

"గారడీవాడా?" గారడీవాళ్ళు చేసే తమాషా లెన్నో వాళ్ళమ్మ చెప్పగా విన్నాడు రాముా

"ఆదేను అబ్బో బోల్డన్ని మాజిక్కులు చేస్తాట్ట బేడిస్తే లోపలికొచ్చి చూడనిస్తాడు."

"బేడిచ్చి ఎంతమందైనా వెళ్ళచ్చా?" గోపీ అనుమానం.

"అబ్బా! ఆశ, దోసె, అప్పడం, వడ. ఒక్కొక్కళ్ళూ బేడివ్వాలి నాయనా?"

"అదేగా నేను చెప్పాలనుకున్నది. రేపు శనివారం కదా మధ్యాహ్నం బడిలేదుగా మనకి. పొద్దున్న బడి వదిలిపెట్టగానే ఇంటికెళ్ళి అన్నం తినేసి, బేడ తీసుకుని అందరం బడిదగ్గర కొచ్చి కలుసుకోవాలి. ఇక్కణ్ణించే వెళ్ళాలి. సరేనా?"

"ఓ. యస్."

"ఏరా మురళీ నువ్వు రావా?" నవ్వుతూ చూశాడు సత్యం.

"వస్తానా!"

"ఆరోజు గాలిపటం కొంటానని కోశావుగా అప్పుడేమైందీ? ఈసారీ అంతే అవుతుంది"

"కాదురా. నే నొస్తాను" అనేసి గబగబా ఇంటివైపు నడిచాడు మురళి

ఆరాత్రి అన్నం తింటూ మెల్లిగా అడిగాడు, "అమ్మా! మరే మేం మాజిక్కు చూడ్డాని కెళ్ళద్దా?"

"మేమంటే ఎవరురా?"

"మరి... మరే నేమా, సత్యం, హరి, గోపీ బాబు ఇంకా వస్తారమ్మా?"

"ఏం మాజిక్కు?"

అమ్మ అలా ప్రశ్న వేస్తుంటే తప్పకుండా పంపిస్తుందనే అనుకున్నాడు మురళి

అక్కడ పెద్ద బజార్లోకి వచ్చాడుటమ్మా మాజిక్కులు చేసేవాడు గారడీ వాడంటారు కదమ్మా అవి చేసేవాణ్ని. మరి బేడేటమ్మా చూట్టానికి ఓ చిన్న డేరా వేసుకున్నాట్ట. నువ్వు కూడా వస్తావామ్మా చూట్టానికి. బావుంటాయిట సత్యం చెప్పాడు " ఇంకా ఏదో చెప్పబోతుండగానే సావిత్రి ముఖం చిట్లించి కుంపటిమీద పాలు దింపటానికి లేస్తూ అంది "అలాంటివేం బాగుండవురా అలాంటివాటికి నానా రకాల జనం బేడ బేడే కదా అని మూగుతారు నిన్ను తోసి పడేస్తారు లోపల కూర్చోడానికి ఏవన్నా ఉంటాయి గనకనా? నువ్వా జనంలో నుంచోలేవు కూడా.. వూ........పెరుగువేస్తా నన్నం కలుపు"

"కాదమ్మా మరి నేను నుంచోగలను."

"చెప్తున్నానుగా వద్దని పెద్ద సర్కసేదైనా వచ్చినప్పుడు వెళ్దాంలే ఇటువంటి వాటికి వెళ్ళకూడదు"

"ఎందుకెళ్ళకూడదు ?"

"అబ్బబ్బ నీకు చెప్పలేను అన్నం తిని వెళ్ళి చదువుకో"

అంతే ఇంక అమ్మ దాన్ని గురించేమీ మాట్లాడదని తెల్సిపోయింది మురళికి పెరుగన్నం సయించలేదు "నాన్న నడిగితే?" అనుకున్నాడు కంచంలో గీతలు గీస్తూ "అమ్మొద్దంటే నాన్నేం డబ్బు లివ్వడు అప్పుడమ్మ గాలిపటంవద్దు ఏం వద్దంటే నాన్న మాట్లాడకుండా వూరుకున్నాడుగా. నేను డబ్బు లిస్తాను కొనుక్కోరా అన్నాడా?

హాల్లో కూర్చున్న లక్ష్మణ్రావ్ మురళి అడగడం, సావిత్రి వద్దనడం అన్నీ విన్నాడు.

* * *

ఒకటిన్నరైంది ఇంకో అరగంటే ఉంది. ఏంచెయ్యాలో తోచలేదు మురళికి. అమ్మ నిద్ర

...తోంది. వాళ్ళింట్లో [illegible]

"ఏంచెయ్యాలి? సత్యం, రామూ వాళ్ళందరూ ఈపాటికి బయల్దేరుంటారు ఇంటి దగ్గర." కాలు కాలిన పిల్లిలా ఆ మూలకీ ఈ మూలకీ తిరుగుతున్నాడు మురళి.

"అసలు అమ్మెందుకివ్వదూ డబ్బులు. రెండణాలేగా. ఇంకా పెద్ద సర్కస్‌కయితేనే ఎక్కువ డబ్బు అవుతాయి. దీనికయితే చీడేగా! ఇంట్లో కోళ్ళన్ని డబ్బులున్నాయిగా!" ఆలోచిస్తున్న మురళి చిన్ని బుర్రలోకి మెరుపులాంటాలోచన వచ్చింది.

"అవును తీసుకుంటే ఏం? అమ్మెప్పుడూ వంటింట్లో డబ్బులు పెడుతూనే ఉంటుంది. ఒక్క రెండణాలేగా. పర్వాలేదు. తీసేసుకుని వెళ్ళిపోతే సరి. "వంటింట్లోకి చప్పుడు చెయ్యకుండా వెళ్ళాడు. షెల్ఫ్‌లో కింద అరలోనే కనపడ్డాయి. సరిగ్గా పన్నెండు పైసలే తీసుకోబోతుంటే మళ్ళీ భయం లోపల్నించి తొంగి చూసింది

"దొంగతనం చేస్తున్నావా?" బెదిరించింది మనసు

చెయ్యి వెనక్కి తీసేసుకున్నాడు కానీ కళ్ళ ముందర నవ్వుతున్న సత్యం, గోపీ రూపాలు కనిపించేసరికి చెయ్యి ముందుకే వెళ్ళింది. గబుక్కుని జేబులో పడేసి, వచ్చి చెప్పులు తొడుక్కున్నాడు.

"ఎక్కడికిరా బయల్దేరావ్?" ఇటునించి అటు తిరిగి పడుకుంది సావిత్రి.

"గోపీ వాళ్ళింటికమ్మా లెక్కలు చేసుకుంటాను"

"చదువుకోసరం అని పేరేగాని మీరు చేసేది ఆట్లాడ్డమేగా! సర్లే తొందరగా వచ్చెయ్ మళ్ళీ" నిద్రమత్తులో ఉండబట్టి సరిపోయిందిగానీ లేకపోతే 'పుస్తకాలు తీసికెళ్ళవేం మరి?' అని తప్పకుండా అడిగేదే

అసలా వూహ రానేలేదు మురళి బుర్రలోకి వచ్చుంటే ఏ పుస్తకం చేతిలో పట్టుకునేవాడేమో.

* * *

"వంటింట్లో షెల్ఫ్‌లో నేను చిల్లర పెట్టాను. ఇప్పుడు జ్ఞాపకం వచ్చి చూస్తే లేవు. వాడు తీసి వుట్టున్నాడు." పత్రిక పేజీలు తిరగేస్తూ అంది సావిత్రి.

అక్కడే కూర్చుని ఏదో రాసుకుంటున్న లక్ష్మణ్రావ్ అంతకుముందే గ్రహించాడు సావిత్రి ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోందని అందుకే అలా పత్రిక అటునించి ఇటూ, ఇటునించి అటూ పూరికే తిప్పుతోందని

"ఎవరూ? మురళా?"

"మరింకెవరు?"

"వాడి నడిగావా మరి?"

"అడిగాను. తీశానని చెప్తే దేవిటి?"

"ఒకవేళ తియ్యలేదేమో?"

"బావుంది. ఇంకెవరున్నారు మరి తియ్యడానికి పనివాళ్ళు వంటింట్లోకి రానేరారయ్యె అయినా రెండణాలకోసం అటువంటి పని చేస్తారా వాళ్ళు?"

భర్త ఏమీ మాట్లాడక పోయేసరికి మళ్ళీ అంది, "నిన్న రాత్రి ఇవాళ ఏదో మాటిక్కూటు మూడ్డావి కెళ్తానని అడిగాడు."

"విన్నాను" రాసిన కాగితాన్నీ, పెన్నూ ప్రాయు

# నిజం

రొక్కీ పడేసి కుర్చీల్లో వెనక్కి చేరబడి కూర్చున్నాడు లక్ష్మణ్రావ్

ఒకసారి తలెత్తి చూసి మళ్ళీ పత్రిక వంకే కళ్ళు తిప్పింది సావిత్రి.

"నేనొద్దన్నాను."

"అదీ విన్నాను" అలా వద్దనడం తనకేమాత్రం నచ్చలేదన్నట్టుగా ఉన్న అతని కంఠధ్వనిని స్పష్టంగా వినగలిగింది.

"అందుకే అంటున్నాను వాడు తీశాడని. వద్దన్నారుకదా అని చెప్పకుండా ఆ డబ్బులు తీసుకుని వెళ్ళాడు పైగా చదువుకోడానికి వెళ్తున్నానని అబద్ధం కూడా చెప్పాడు."

"మరి పుస్తకాలు తీసికెళ్తున్నాడో లేదో చూడలేదా నువ్వు?

"పుస్తకాలు పట్టుకుంటేమాత్రం ఎలా తెలుస్తుంది. చదువుకోడానికే వెళ్తున్నాడని అనుకోడానికి ఓ పుస్తకం పట్టుకోవచ్చు వెళ్ళడం ఇంకెక్కడికో వెళ్ళొచ్చు అయినా పుస్తకాలున్నదీ లేనిదీ నేను చూడలేదు వాడు వచ్చేటప్పటికి నేను వంటింట్లో ఉన్నాను"

"వాడిప్పుడు నిద్రపోయినట్టున్నాడుగా? రేపు నే నోసారడగనా మళ్ళీ?"

"అడిగితేమాత్రం ఏం లాభం? నాకు చెప్పిన జవాబే వస్తుంది" అంతటితో సంభాషణాగిపోయింది

* * *

మళ్ళీ రెండు మూడు సార్లు వంటింట్లో డబ్బులు మాయమవడం కనిపెట్టింది సావిత్రి ఇంక ఉండలేక ఒకరోజు మురళింట్లో లేనప్పుడు మళ్ళీ భర్తతో చెప్పింది అంతా విని మండిపడ్డాడు లక్ష్మణ్రావు. "నువ్వే కారణం" దానికి అంటూ.

[illegible] కారణం నేనా?" నమ్మలేనట్టుగా చూసి అర్థం కానట్టు తెల్లబోయింది.

"నువ్వే. ముమ్మాటికీ నువ్వే" మన్మధుణ్ణి భస్మం చేసిన సమయంలో త్రినేత్రు డెలా ఉన్నాడో తెలియకపోయినా ఇప్పుడీ సమయంలో వూహించుకోగలిగింది సావిత్రి.


ఎలాగో ధైర్యం కూడగట్టుకుని తడబడుతూ అంది "వాడు మంచి పన్లు చెయ్యాలని, మంచి పేరు తెచ్చుకోవాలనీ దేవుణ్ణి ప్రార్థిస్తానుగానీ ఇలా దొంగతనం నేర్చుకోవాలని కోరుకుంటానా?"

"ఊరికే దేవుణ్ణి ప్రార్థిస్తే అవుతుందా?" అప్రయత్నంగా పైకే పలికా యీ మాటలు లక్ష్మణ్రావు పెదాలు.

ఆ మాట వినవక్కే అంది సావిత్రి "రోడ్డు మీద ఏవి పడితే అవి కొనుక్కు తిని ఎక్కడలేని రోగాలు తెచ్చుకుంటాడేమో అని, పదిమందిలోకి వెళ్తే చెడిపోతాడేమోనని ఇంట్లో ఉన్నా, బయట ఉన్నా వాడిమీదే నా మనసుంటుందే అటువంటిది.." గొంతు జీరబోయి మాట్లాడలేకపోయింది సావిత్రి. కన్నీళ్ళు చెంపల్ని తడుపుతున్నాయి. మెల్లిగా పమిట చెంగుతో కళ్ళు తుడుచుకుంటూ నుంచుండిపోయింది

"నీలో ఒక లోపం ఉంది నాకు బాగా తెలుసు" కోపం అంతా ఎక్కడికి పోయిందో మరి. చాలా మెల్లిగా, అతి మృదువుగా అనాటున్నాడు లక్ష్మణ్రావు.

ఒక నిముషం ఆగి మళ్ళీ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు "నేను చిన్నప్పుడు బడికెళ్ళకుండా ఎప్పుడూ గాలి పటా లెగరేస్తూ ఉండేవాణ్ణి. అసలొకవేళ నీ కా సంగతి తొమ్మిదేళ్ళ క్రిందట తెలిసుంటే ఇప్పుడీ ఇంట్లో ఉండేదానివికాదా? నే నిలా ఎందుకంటున్నానో నీ కీ పాటి కర్థమయ్యే



# నిజం

[illegible] కిటికీ దగ్గరకెళ్ళి బయటికి చూస్తూ నిల్చున్నాడు.

ఆలోచించడానికి ప్రయత్నిస్తున్న సావిత్రి వంక వెనక్కి తిరిగి ఒకసారి చూసి అన్నాడు. "నువ్వనుకునే దేమిటో నే నర్థం చేసుకున్నాను. గొప్పవాళ్ళ పిల్లలు గాలిపటా లెగరెయ్యడమేమిటి చక్కగా ఏ క్రికెట్టో, రింగో ఆడటం నేర్చుకోక అని నువ్వనుకుంటావు. ఏవో అటువంటి ఆటలే ఆడాలని నీ ఉద్దేశ్యం. అందులో తప్పుందని నేన నను. కానీ గాలిపటా లెగరేస్తే కూడా ఏమీ తప్పు లేదనే నేను చెప్పేది. నీకటువంటివాటిమీద చిన్న చూపు అది మన గొప్పకి, పరువుకి భంగం అను కుంటావు. అందుకే ఆరోజు వాణ్ణి నువ్వు గాలి పటం కొనుక్కో నివ్వలేదు. ఔనా కాదా?"

ఏం మాట్లాడాలో తెలియలేదు సావిత్రికి ఆ మాటలర్థం అయితేకదా తనేమన్నా మాట్లా డటం!

"వాడెదురుగుండా నిన్ను కాదని నేను డబ్బు లివ్వడం ఎందుకని వూరుకున్నాను. నీలో మార్పు కోసం ఎదురు చూద్దామనుకున్నాను. వాడు రోజా మాజిక్కేదో చూడ్డానికి వెళ్తాననడం, నువ్వు వద్దనడం కూడా విన్నాను. అప్పుడు కూడా నేనేం మాట్లాడలేదు. విని వూరుకున్నాను తప్ప. నువ్వు వాడితో ఏమన్నా వప్పుడు?"

తలెత్తి చూడలేకపోయింది సావిత్రి.

"అలాంటివాటికి మనం వెళ్ళకూడదన్నావు గుర్తుందా? అంటే నీ ఉద్దేశ్యం 'మనం గొప్ప వాళ్ళం. అలాంటి రెండణాలకే చూపించే మాజి క్కులు బీదవాళ్ళకోసం వాళ్ళే చూస్తారు మనం చూడటం ఏవిట'ని కదూ! దానికి వాడెళ్ళాడంటే నీకు నామర్దా అనిపిస్తుంది ఔనా? కానీ నువ్వొ కటి మర్చిపోయినట్టున్నావు వాడు చిన్నవాడు. గొప్ప, బీద అనే భేదాలు వాడికిలేవు. తెలియవు కూడా. గోపీతో ఎంత సరదాగా, సంతోషంగా ఆడతాడో, గుడిసెలోఉండే రంగడితో కూడా అంత సరదాగానూ ఆడగలడు వాడు"

ఇంక నిల్చోలేక రెండు చేతుల్లోనూ ముఖం దాచుకుని ప్రక్కనేఉన్న కుర్చీలో వాలిపోయింది సావిత్రి.

"ఏడుస్తున్నావా? పర్వాలేదు నువ్వు చేస్తున్న తప్పు కొమాత్రం కన్నీళ్ళు కారచ్చు" నవ్వగలి గాడు లక్ష్మణరావు.

"గొప్ప, బీద తారతమ్యంలేని వాడికి నువ్వు అటువంటి రెండు జాతులున్నాయని నమ్మకం కలిగించి ఆ రెండింటినీ వాడి మనస్సులో వేరు వేరు అరల్లో బిగించడానికి ప్రయత్నిస్తున్నావు. కాదన గలవా? నువ్వేడవాలని కాదు నేనిదంతా చెప్తు న్నది. నీ లోపం ఏవిటో తెలుసుకుంటావని. ఒక సారి రంగడు తను మట్టితో చేసిన బొమ్మొ కటి చూపిస్తానని మురళిని వాళ్ళింటికి రమ్మ న్నాడు నీకు జ్ఞాపకం ఉండే ఉంటుంది మురళి వెళ్ళబోతుంటే నువ్వు వద్దన్నావు. ఆ బొమ్మ రంగడిని మనింటికే తీసుకొచ్చి మురళికి చూపించ మన్నావు. రంగడు తెచ్చాడనుకో. కానీ నువ్వ ప్పుడు మురళికి నూరిపోసిన హితబోధ నేను మర్చిపోలేదు."

చల్లని గాలి కిటికీలోంచి వచ్చి తాకుతున్నా సావిత్రి ముఖంమీద స్వేద బిందువులు ఆర లేదు. ఎంత తుడుచుకున్నా కన్నీరు కూడా స్రవిం చడం ఆగలేదు. వణికే కంఠంతో అంది "వద్దు ఇంకేం చెప్పద్దు. నాకేం చెప్పద్దు"

"కాదు. నన్ను చెప్పనీ. నీ లోపం ఏవిటో ఇవాళ నీకు పూర్తిగా తెలియాలి. వంట చెయ్యా లని తొందరా? పర్వాలేదులే. ఓ పూట భోజనం లేకపోయినా ఏమీ ప్రమాదంలేదు కానీ సమయం వచ్చినప్పుడు మనలోఉన్న లోపాలు తెల్సుకుని దిద్దు కోకపోతే ముందు ముందు పెద్ద ఆపదలో చిక్కు పడతాం"

రెండు క్షణాలు మౌనం వహించి మళ్ళీ అన్నాడు లక్ష్మణరావ్.

"నువ్వారోజు మురళి, 'రంగడింటి కెందు కెళ్ళకూడదమ్మా' అనడిగినప్పుడు "వాళ్ళమ్మ మనింట్లో పని చేస్తుంది కదురా? పని చేసే వాళ్ళింటికి మనం వెళ్ళడమేంటి? ఎవరైనా నవ్వరూ? ఛీ. వెళ్ళకూడదని చెప్పావు అప్పటినించీ వాడసలు రంగడితో సరిగ్గా మాట్లాడ్డమే మానేశాడు నువ్వు వాణ్ణి ప్రేమించవలసిన దానికన్నా ఎక్కువే ప్రేమిస్తున్నావు నాకు తెల్సు. కానీ ఆ ప్రేమ, గారాబం ఇస్తున్న విసిక వెల్తురులో, నువ్వు వాణ్ణి పూలబాటమీదుగానే పంపుతున్నాననుకొని ముళ్ళబాటలోకి తోస్తున్నావు అది నీకు తెలియ లేదు నలుగుర్లోకీవెళ్తే వాడు నలిగిపోతాడని భయం నీకు. ఆ కారణం కూడా ఉందిగా ఆరోజు వాణ్ణి మాజిక్కు చూడటానికి పంపించకపోవడానికి? వాడి సంగతి తెలిసి కూడా నువ్వు డబ్బు లెప్పుడూ ఇవ్వలేదు వాడికి క్లాసులో అందరూ తెచ్చు కుంటూ ఉంటే వాడికి చిన్నతనంగా ఉండి ఉంటుంది. నిన్నడిగితే ఎలాగూ ఇవ్వనని తెల్సిపోయింది అందుకే చెప్పకుండా తీసుకోవడం అలవాటు చేసుకున్నాడు. మన కెలాగో లేకపోతే పోనీ ఏదో అనుకోవచ్చు. ఉండి కూడా వాడలాంటి పనికి అలవాటు పడ్డా డంటే కారణం నువ్వు కాదా? పెద్దయ్యాక కూడా వాడీ అలవాటు మానుకోలేక ఇంట్లోనేకాక బయట కూడా చేస్తుంటే అప్పుడు తెలుస్తుంది నీకు. ... రేపు వాళ్ళ మేస్టారు క్లాస్ పిల్లలందర్నీ ఎక్క డికో తీసికెళ్తారని చెప్పాడుకదూ! డబ్బులేమన్నా కావాలంటే ఇచ్చి తప్పకుండా పంపించు వాణ్ణి రేపు" చెప్పులు తొడుక్కుని గబగబా బయటికి వెళ్ళిపోయాడు లక్ష్మణరావ్.

* * *

ఆ రాత్రి మురళిని గురించీ, దొంగతనం గురించీ ఆలోచిస్తూ పడుకుంది సావిత్రి.

"అమ్మా! మరే! మా మాస్టారు రేపు మా అందర్నీ ఒక తోటకి తీసికెళ్తున్నారమ్మా పొద్దున్న ఏడున్నరకి స్కూల్ దగ్గరకి అందర్నీ వచ్చెయ్య మన్నారు అన్నం తినేది కూడా తోటలోనే. అక్కడ బోల్డన్నాటలాడుకుంటాం. అక్కడే యేం చేశామో, ఏం చూశామో అన్నీ మా పుస్తకాల్లో రాయాల్ట కూడా నమ్మా మళ్ళీ సాయంత్రం చల్లబడ్డాక వచ్చేస్తాం"

"ఎంతదూరం ఉంటుందో ఏమో?" ఇష్టం లేనట్టుగా మొహం పెట్టింది సావిత్రి

"మైలు దూరంకంటె కొంచెం ఎక్కువ టమ్మా అంతే!"

"మైలు దూరం నువ్వు నడవలేవు"

"నేను నడవగలనమ్మా" అందరూ లైన్లు కట్టి నడుస్తున్నట్టు కళ్ళముందు కనిపించింది మురళికి అప్పుడే వెళ్ళిపోయినట్టే సంబరపడి పోతున్నాడు

"వాళ్ళిష్టం వచ్చినట్టు తిప్పుతారు. మళ్ళీ తర్వాత నాల్రోజులు పడకేస్తావు ఎందుకొచ్చిన గొడవ హాయిగా ఇంట్లోనే ఆడుకో."


డబ్బులేం తీసుకు రమ్మన్లేదు కాబట్టి తప్ప కుండా పంపిస్తుందనే అనుకున్నాడుగానీ ఇలా అంటుందనుకోలేదు మురళి

"రేపు వాడిని వెళ్ళనివ్వకూడదూ?" లక్ష్మ ణరావ్ కలగ జేసుకున్నాడు

"వెళ్ళడమంటే మాటలా? ఎన్ని మైళ్ళు తిర గాలో ఏమో?"

"వాడొక్కడే వెళ్తున్నాడా ఏమన్నానా? పిల్ల లందరితో కలిసి వెళ్తున్నప్పుడు ఆ సరదాలో వాడికి కాళ్ళు నెప్పులూ ఉండవు, ఏవీ ఉండవు ఒకవేళ ఇంటికొచ్చింతర్వాత కాళ్ళు నెప్పులన్నాగానీ సర దాగా తిరిగిందానిముందు వాడికదెక్కువనిపిం చదు. వాడి కిష్టంగా ఉన్నప్పుడు పంపించడానికి మనదేం పోయింది?"

ఆ మాటతో ఉలిక్కిపడింది సావిత్రి.



ఒక్కడే నడిచి వెళ్ళిపోయాడు మురళి.

ఏడుస్తూ చెట్టుకింద కూర్చున్నాడు.

కొంతసేపటికి ఉలిక్కిపడి మెలుక్కొని తిరిగి చూశాడు భుజంమీద ఎవరిదో చెయ్యి పడేసరికి.

నల్లగా, బలంగా ఉన్న ముగ్గురు మనుషుల్ని చూసి వణికిపోయాడు.

"భయం లేదులే బాబూ! ఎవరు నువ్వు"

"నాపేరు మురళి!"

"ఇక్కడ కూర్చున్నా వెందుకని?"

"మేవెవరో తెల్సా? దొంగలం"

"నీ కెవరూ లేరా?"

ఏడుపాగలేదు మురళికి.

"ఎవరూలేరుగావున్నా. మనతో తీసి కెళ్దాం."

"మాతో వస్తావా?"

బలవంతాన ఏడుపాపుకుని మెల్లిగా అన్నాడు. "నాకు దొంగతనం చెయ్యడంవచ్చు దొంగలంటే నా కిష్టం. అమ్మెప్పి ఇవ్వదుగా. మనవే తీసేసుకో వచ్చుకదూ!"

"మంచి ఉషారైనవాడే!"

"ఔను. తీసుకుపోదాం. పనికొస్తాడు"

"వద్దు మా బాబుని తీసికెళ్ళద్దు తీసికెళ్ళద్దు" వణుకుతున్న చేతులతో గట్టిగా పట్టుకుంది సావిత్రి మురళిని.

ఇంకా గుండెల్లో దడ తగ్గకముందే మెళకువ వచ్చింది.

భయంతో అదురుతున్న పెదాలు "మురళీ.... మురళీ" అంటున్నాయి సన్నగా. కళ్ళు తెరిచి చూచేసరికి పక్కనే హాయిగా నిద్రపోతున్న మురళి కనిపించాడు సావిత్రికి తనకి వచ్చింది కల అని తెల్సుకుని బరువుగా నిట్టూర్చి 'పట్టి కలకాదు—పీడ కల' అనుకుంది మెల్లిగా

మురళిమీద వేసిఉన్న చేతులింకా కల గురించిన భయంతో వణుకుతూనే ఉన్నాయి. "తప్పకుండా నిన్ను రేపు తోటకి పంపిస్తానురా. నిజంగా పంపిస్తాను మంచివాడివికదూ నువ్వు నువ్వు దొంగల్లో చేరవు ఛి. ఛీ. నీకు దొంగతనం ఇష్టంలేదు కదూ! మంచివాడివి నువ్వు నాకు తెల్సు. గాలిపటం కొనుక్కోడానికి కూడా రేపు డబ్బు లిస్తాను నువ్వొకటి కొనుక్కొని రంగడి క్కూడా కొనిపెట్టాలి తెల్సా నీకంటే రంగడు ఒక తరగతి చిన్నకదూ. పాపం వాడికి లెక్కలు సరిగ్గా రావుట. కూడికలూ, గుణింతాలూ నీకు బాగా వచ్చుగా వాడికి చెప్తూ ఉండు అప్పుడప్పుడు వాడిచేత ఎక్కాలు కూడా రోజూ అప్పచెప్పించుకో వాడితో మాట్లాడటం మానేశావా? ఎందుకూ? నామీూలానేకదూ!" తన మాటలు మురళి వింటున్నట్టే చెప్తోంది సావిత్రి

"ఇంక రేపటినుంచీ నువ్వు మంచివాడివవుతావు మురళీ కాదు కాదు. నేను మంచిదాన్నవుతాను. ముందు నేను మంచి దాన్నయితేనేగా నువ్వు మంచి వాడివయ్యేది. నిజంకదూ!"

నిద్రలో 'ఊ' అన్నాడు మురళి. ★





# ప్రతిఫలం

మహీధర నళినీమోహన్

ఆ ఏడాది మౌల్వీ నసిరుద్దీన్ దొడ్లోవున్న అత్తిచెట్టు విరగ కాచింది. వాటిని రాజుకి బహుమతి ఇవ్వాలనుకొన్నాడు. తట్టనిండా కోసుకొని తైమూర్ కోటకి వెళ్లేడు.

ద్వారం వద్ద రాజభటులు మౌల్వీని ఆపేసేరు. ఆయన చేతిలో బుట్ట లాక్కుని అత్తిపళ్ళు తలా నాలుగు తినేశారు. చేయగలదేమీ లేక మౌల్వీ గుమ్మంలోనే చదికిలబడిపోయాడు.

ఈ లోపున కొందరు దొంగల్ని పట్టుకొని కొందరు రాజభటులు అక్కడికి వచ్చేరు. బందిఖానా కోటలో వుంది. ఆ దొంగల్ని లోపలికి తీసుకు వెళ్ళబోయే ముందు వాళ్ళని లెక్కవేశారు చూస్తే ఒకడు తక్కువైనట్లు తేలింది. దారిని వస్తూండగా ఒకడు రాజభటుల కన్నుగప్పి తప్పించుకపోయాడన్న మాట. రాజభటులు హడలిపోయారు. దొంగని తప్పించుకు పోనిచ్చినందుకు తైమూర్ పీకతీసేస్తాడని భయపడ్డారు. గుమ్మంలో కూర్చునివున్న మౌల్వీని జతపరచి ఆ సంఖ్య పూర్తి చేశారు. తీసుకుపోయి అందరినీ ఖైదులో పడేశారు.

మౌల్వీ మొర్రో అంటే వినిపించుకొనేవాళ్ళెవరు? అలాగే రోజులూ, వారాలూ గడిచి పోయాయి. మౌల్వీ ఖైదులోనే మగ్గిపోతున్నాడు.

ఓ రోజున రాజు తైమూర్ ఖైదు చూడడానికి వచ్చేడు. మౌల్వీని గుర్తు పట్టేడు.

"ఏం నేరం చేసే వయ్యా ఇక్కడున్నావు?" అని ప్రశ్నించేడు.

తైమూరు జరిగిందంతా విని వెంటనే ఆయన్ని విడిపించేడు.

"నువ్వు తెచ్చిన అత్తిపళ్ళు అద్భుతంగా వున్నాయి. నీకు ఏం బహుమానం ఇయ్యమంటావో చెప్పు."—అన్నాడు.

మౌల్వీ చాలా వినయంగా నమస్కరించేడు.

"ప్రభువులు దీర్ఘకాలం సుఖంగా వుండాలి. అంతకన్న కావలసిందేమిటి? ఇప్పటికే మీ వలన మహోపకారం పొందేను. ఇంకా అడగడానికి సిగ్గువేస్తూంది. అయినా ప్రభువుల ఆజ్ఞను తీసెయ్యలేను. పదునైన మంచిగొడ్డలి ఒకటి ఇప్పించండి. చాలు."

తైమూర్ ఆశ్చర్యపడ్డాడు.

"గొడ్డలా? ఎందుకు?"

"గొడ్డలే దేవరా! ఇంకెవరూ ఇల్లాంటి ప్రమాదంలో పడకుండ ఆ అత్తిచెట్టుని కొట్టేస్తా." ✦